క్లుప్తంగా

దేవస్థానం చైర్మన్‌గా నాగేంద్ర ప్రసాద్



నియామక ఉత్తర్వులు అందజేస్తున్న ఎంపీ భరత్ రామ్

రాజమహేంద్రవరం సిటీ: ఉమా కోటిలింగేశ్వర దేవస్థానం, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్‌గా 38వ డివిజన్ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి అరిగెల బాబు నాగేంద్ర ప్రసాద్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం ఆయనకు ఎంపీ మార్గాని భరత్ రామ్ నియామక ఉత్తర్వులు అందించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ గతంలో కోటిలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నాగేంద్ర ప్రసాద్ సేవలు అందించడంతోనే తిరిగి మళ్లీ ఆయననే చైర్మన్‌గా నియమించామన్నారు. దేవస్థానం అభివృద్ధికి ఏ సహకారం కావాలన్నా తన వంతు సహకారాన్ని అందిస్తానన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నగర్ కోఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి పాల్గొన్నారు.

అబ్దుల్ కలాంకు నివాళి



కలాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న వక్ఫ్‌బోర్డ్ జిల్లా చైర్మన్ మహమ్మద్ ఆరిఫ్

సీటీఆర్ఐ: జగతి మెచ్చిన జ్ఞానసంపన్నుడు అబ్దుల్ కలాం అని వక్తలు కొనియాడారు. భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని గురువారం వక్ఫ్‌బోర్డ్ జిల్లా చైర్మన్, అబ్దుల్ కలాం వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ ఆరిఫ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో దేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపిన గొప్ప శాస్త్రవేత్త కలాం అన్నారు. సామాజిక సేవకుడు అమీర్ పాషా, జమాతే ఇస్లామియా హింద్ నగర అధ్యక్షుడు అహ్మద్, ముస్లిం నాయకులు షేక్ నిజాం, మహమ్మద్ షబ్బీర్, మహమ్మద్ అయాజ్ అక్బర్, వైఎస్సార్ సీపీ నాయకుడు ఆరిఫుల్లాఖాన్, అసదుల్లా ఖురేషి పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శనీయం



నివాళులర్పిస్తున్న జక్కంపూడి గణేష్

భారతరత్న, మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శమని వక్తలు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా గురువారం నందం గనిరాజు జంక్షన్‌లోని కలాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ దేశానికి కలాం అందించిన సేవలు చిరస్మరణీయని కొనియాడారు. ఉమ్మడి గోదావరి జిల్లాల యువజన విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కలాంను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యాంకర్ చోటు, గంగిరెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, పంతం కొండలరావు, అరిగెల బాబు, గుదే రఘు నరేష్ పాల్గొన్నారు. పీస్ ఫర్ పీపుల్ వెల్ఫేర్ సంస్థ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాంకు నివాళులర్పించారు. సంస్థ అధ్యక్షుడు లంక సత్యనారాయణ, సభ్యులు పాల్గొన్నారు.

డిమాండ్లు నెరవేర్చాలి

రాజమహేంద్రవరం రూరల్: విద్యుత్ ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని ఏపీ ట్రాన్స్‌కో ఓఅండ్ఎం సర్కిల్ జేఏసీ చైర్మన్ జగతా అచ్యుత రామయ్య డిమాండ్ చేశారు. ఏపీ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జేఏసీ పిలుపు మేరకు గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో బొమ్మూరులోని 220 కేవీ సబ్‌స్టేషన్ వద్ద ధర్నా చేశారు. సెక్రటరీ జనరల్ ఎంఎస్ విద్యాసాగర్, ఏఏవో పీఎస్ బాలసుబ్రహ్మణ్యం, జేఏవో కేవీ రమణ మాట్లాడారు.

రాజమహేంద్రవరం సిటీ: ఏపీఈపీడీఎల్ సర్కిల్ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకుడు, రాజమహేంద్రవరం టౌన్ ఎగ్జిక్యూటివ్ ఆపరేషన్స్ డీఈ నక్కపల్లి శామ్యూల్, రూరల్ ఈఈ దాట్ల శ్రీధర్ వర్మ, జేఏసీ చైర్మన్ వీవీవీఎస్ నాగేశ్వరరావు, కో చైర్మన్ పి.రామ్‌రెడ్డి పాల్గొన్నారు.

సినిమాలు

రాజమహేంద్రవరం
శ్యామల, సూర్యమినీ, సూర్యప్యాలెస్, స్వామి, శివజ్యోతి, అనుశ్రీ, రాజా, అశోక, ఊర్వశి, రంభ, మేనక: బ్రో
అప్సర: బేబీ
నామవరం
వీఎస్ మహల్ : బ్రో
ధవళేశ్వరం
మురళీకృష్ణ : బ్రో
కడియం
వెంకటసూర్య : బ్రో

గోదారమ్మ ఉరకలు

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలతో గోదారమ్మ ఉరకలెత్తుతోంది. నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. నగరంలోని వివిధ ఘాట్ల వద్ద నీరు ప్రమాదకరంగా ప్రవహిస్తోంది. దీంతో సందర్శకులను అనుమతించడం లేదు. గోదావరికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో ముందస్తు సహాయక చర్యలు చేపడుతున్న నగరపాలక సంస్థ కమిషనర్ కె.దినేష్ కుమార్ తెలిపారు. ఆయన గురువారం అధికారులతో కలిసి గోదావరి ఘాట్‌లను పరిశీలించారు. కోటిలింగాల ఘాట్, పుష్కర ఘాట్, లాంచీల రేవు, సరస్వతీ ఘాట్ తదితర ప్రాంతాల్లో వరద పరిస్థితిని సమీక్షించారు. ధవళేశ్వరం బాబా గుడి ప్రాంతంలోని పంపింగ్ స్టేషన్‌లో 150 హార్స్ పవర్ మోటార్లు రెండింటిని ఏర్పాటు చేశామని తెలిపారు. లంకలోని వరద బాధితులకు స్థానిక కోటిలింగాల ఘాట్ వద్ద పందిరి మహాదేవుడు సత్రం లోనూ, రైల్వే స్టేషన్ దగ్గరలోని ఆల్కాట్ గార్డెన్స్ కల్యాణ మండపం లోనూ పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. కాగా.. ఆయా కేంద్రాల్లో వసతులను కమిషనర్ దినేష్ కుమార్ పరిశీలించారు. ఆయన వెంట నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ సత్యవేణి, ఎస్ఈ పాండు రంగారావు, ఎంహెచ్ఓ వినూత్న, ఇతర సిబ్బంది ఉన్నారు.

– రాజమహేంద్రవరం సిటీ



పుష్కరాలరేవులో మునిగిన నిత్యహారతి ప్రదేశం



ధవళేశ్వరం సాయిబాబా గుడి వద్ద సిద్ధం చేసిన ఇసుక మూటలు



వరద పరిస్థితిని సమీక్షిస్తున్న కమిషనర్ దినేష్ కుమార్



పుష్కరాల రేవు సమీపంలోని హేవలాక్ బ్రిడ్జ్ వద్ద 54 అడుగులకు చేరిన నీటిమట్టం



పుష్కరఘాట్‌లోకి సందర్శకులు రాకుండా ఏర్పాటు చేసిన బారికేడ్లు

వ్యక్తి అదృశ్యం



బంగారు చిన్నయ్య (ఫైల్)

రాజమహేంద్రవరం రూరల్: రాయవరం మండలం పసలపూడికి చెందిన బంగారు చిన్నయ్య, వరలక్ష్మి దంపతులు బొమ్మూరులోని మహాత్మాగాంధీ వీధిలోని కుమారుడి ఇంటికి వచ్చారు. ఈనెల 24న కుమారుడు విశాఖపట్నం వెళ్లగా, కోడలు ఇంటిలో పనిచేసుకుంటోంది. ఆ సమయంలో 56 ఏళ్ల బంగారు చిన్నయ్య బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఆయనకు రెండు చెవులు సరిగ్గా వినిపించవు. చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించిన ఆచూకీ లభించకపోవడంతో భార్య వరలక్ష్మి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. హెడ్ కానిస్టేబుల్ బీఎంఎస్ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు ఇన్‌స్పెక్టర్ ఆర్.విజయకుమార్ 94407 96533 నంబర్‌కు తెలియజేయాలని హెచ్‌సీ కోరారు.

కడియంలో బాలిక..

కడియం: మండల కేంద్రమైన కడియం గ్రామానికి చెందిన పదహారేళ్ల బాలిక అదృశ్యమైందని ఆమె కుటుంబ సభ్యులు గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. 26వ తేదీ రాత్రి ఏడు గంటల వరకు ఇంటి వద్దే ఉన్న బాలిక ఆ తరువాత కనిపించలేదన్నారు. ఎస్ఐ శివాజీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాబూరావు సేవలు చిరస్మరణీయం

విగ్రహావిష్కరణ సభలో హోంమంత్రి వనిత



బాబూరావు విగ్రహావిష్కరణలో పాల్గొన్న హోంమంత్రి వనిత, ఎంపీ భరత్ రామ్, చందన నాగేశ్వర్, షర్మిలారెడ్డి

రాజమహేంద్రవరం రూరల్: బుర్రకథల ద్వారా ప్రజలను చైతన్య పరిచిన జానపద కళాకారుడు, బుర్రకథ సామ్రాట్ విభూతి బాబూరావు సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత అన్నారు. శాటిలైట్‌సిటీలో ఏర్పాటు చేసిన విభూతి బాబూరావు విగ్రహాన్ని గురువారం ఎంపీ భరత్ రామ్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డితో కలిసి ఆమె ఆవిష్కరించారు. జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక విభాగం తరపున ప్రభుత్వ సంక్షేమ పథకాలను విభూతి బాబూరావు బుర్రకథల ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లడానికి కృషి చేశారని అన్నారు. ఆయన కరోనాతో మృతి చెందడం బాధాకరమన్నారు. విభూతి బాబూరావు పేరున ఔత్సాహిక కళాకారుల కోసం రాజమహేంద్రవరం పరిధిలో ఒక మినీ కమ్యూనిటీ హాలు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ భరత్ రామ్‌కు సూచించారు.

అద్దెలో రాయితీ

ఎంపీ భరత్ రామ్ మాట్లాడుతూ అర్హులైన కళాకారులందరికీ పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని, ఇప్పటికే చాలామందికి పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఔత్సాహిక కళాకారులు వెంకటేశ్వర ఆనం కళా కేంద్రంలో ప్రదర్శనలు ఇచ్చినట్లయితే అద్దెలో 50 శాతం రాయితీ ఇప్పించగలనన్నారు. వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీజీఅండ్ బీసీ చైర్మన్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తోందన్నారు. రుడా చైర్ పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా విభూతి బ్రదర్స్ విభూతి శాంతారాం, శ్రీనివాసరాజు, లోవరాజు, రాజారాం, చిన్నారావులు హోంమంత్రి తానేటి వనిత, ఎంపీ భరత్ రామ్, చందన నాగేశ్వర్, షర్మిలా రెడ్డి, తదితర ప్రముఖులను శాలువా కప్పి, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. వీరేశలింగం పురమందిరం పూర్వ అధ్యక్షుడు జగన్నాథం వెంకటరెడ్డి హోం మంత్రి తానేటి వనితను శాలువా కప్పి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో బుర్రకథ పితామహుడు గొర్రెల రాము, ప్రజానాట్య మండలి జిల్లా గౌరవ అధ్యక్షుడు బొడ్డు బుల్లబ్బాయి, గౌడ, శెట్టిబలిజ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పాలిక శ్రీనివాస్, కొవ్వూరు కౌన్సిలర్ అక్షయపాత్ర శ్రీనివాస రవీంద్ర, కె.శేషగిరిరావు, సఫారీ నాయుడు, రుంకాని రవికుమార్, బత్తిన అప్పారావు పాల్గొన్నారు.

మర్యాదపూర్వకంగా..



కలెక్టర్ మాధవీలతను కలిసిన సాగర్, చిత్రంలో ఎంపీ భరత్ రామ్, డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: డిస్ట్రిక్ట్ ఇండస్ట్రీస్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కమిటీ (డీఐఈపీసీ)లో ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమితులైన ఏపీఐడీసీ స్టేట్ డైరెక్టర్ కానుబోయిన సాగర్ గురువారం కలెక్టర్ మాధవీలతను మర్యాద పూర్వకంగా కలిశారు. ఎంపీ మార్గాని భరత్ రామ్, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్ తదితరులు ఆయన వెంట ఉన్నారు. ఈ సందర్భంగా సాగర్‌కు కలెక్టర్ అభినందనలు తెలిపారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

ధవళేశ్వరం: మణిపూర్ ఘటనల్లో నిందితులను కఠినంగా శిక్షించాలని ధవళేశ్వరం ఎస్ఎంఈ లూథరన్ చర్చి పాస్టర్ అనిల్ కిరణ్, సంఘ పెద్దలు తలారి వరప్రసాద్, అయితాబత్తుల ప్రసాద్, రేగుళ్ల రాజు, బట్టు సునీల్ డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం ధవళేశ్వరం ఎస్ఎంఈ చర్చిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మణిపూర్‌లో చర్చిలను ధ్వంసం చేయడం దారుణమన్నారు. పాస్టర్ అనిల్ కిరణ్ మాట్లాడుతూ బాధితుల కోసం ఎస్ఎంఈ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో సేకరించిన రూ.2.50 లక్షల విలువైన నిత్యావసరాలను పంపించామన్నారు.

పారదర్శకంగా సంక్షేమ పథకాలు

- రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్
- బుర్రిలంకలో గడప గడపకూ..



కడియపులంకలో పథకాలను వివరిస్తున్న చందన నాగేశ్వర్

కడియం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులందరికీ పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ రూరల్ కోఆర్డినేటర్, ఏపీ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్ అన్నారు. మండలంలోని బుర్రిలంకలో గురువారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. చందన మాట్లాడుతూ 98 శాతం ఎన్నికల హామీలను అమలు చేసిన ఘనత జగన్ ప్రభుత్వానిదేనన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, సొసైటీ అధ్యక్షులు తిరుమలశెట్టి శ్రీను, పార్టీ నాయకులు ఊటుకూరి శైలజ, శేఖర్, తిరుకోటి నాగేశ్వరరావు, కూసి సూర్యనారాయణ, గండి రమణ, అయితరెడ్డి అయ్యప్ప, దాసరి శ్రీను, ఆరేటి వెంకట్రావు, రాంబాల దుర్గయ్య, రత్నం కృష్ణ, ముత్యం జగదీష్, కొత్తపల్లి మూర్తి, బోడపాటి సత్యనారాయణ, మూర్తి, జనపరెడ్డి బాబీ పాల్గొన్నారు.

ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలన

ధవళేశ్వరం: ప్రజల ఇంటి ముంగిటకే ప్రభుత్వ పాలనను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీసుకువచ్చారని ఏపీజీఅండ్‌బీసీ కార్పొరేషన్ చైర్మన్, రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. ధవళేశ్వరం సచివాలయం–5కి సంబంధించి సచివాలయ కన్వీనర్ గోలి దేవకుమార్ ఆధ్వర్యంలో గురువారం జగనన్న సురక్ష గ్రామసభను స్థానిక మానేపల్లి కల్యాణ మండపంలో నిర్వహించారు. సచివాలయ కన్వీనర్ డాక్టర్ చొల్లంగి సత్యగిరి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. అనంతరం 2,862 ధ్రువీకరణ పత్రాలను ప్రదానం చేశారు. తహసీల్దార్ చిన్నారావు, ధవళేశ్వరం పంచాయితీ కార్యదర్శి డి.సూరిబాబు, జేసీఎస్ ఇన్‌చార్జి తాటికొండ విష్ణుమూర్తి, హితకారిణి సమాజం డైరెక్టర్ దేవులపల్లి సరితారాణి, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షబ్బర్ బాషా, సచివాలయం5 కన్వీనర్ బొడ్డేటి శివాజీ, వివిధ సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

కడియం: కడియపుసావరం, కడియం గ్రామాల్లో గురువారం 2,646 మందికి వివిధ రకాల ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కడియంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి గిరజాల వీర్రాజు, శాప్ డైరెక్టర్ భీమిరెడ్డి నాగేంద్ర, మండల జేసీఎస్ కన్వీనర్ తాడాల విష్ణుచక్రవర్తి, ఎంపీడీవో కె.రత్నకుమారి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రాజమహేంద్రవరం రూరల్: కోలమూరు గ్రామ సచివాలయం–3 జగనన్న సురక్ష కార్యక్రమం మండల ఇంజినీరింగ్ అధికారి సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ హాజరయ్యారు. ఆయన, సచివాలయ కన్వీనర్లు గాబ్రియేలు, ఆనందరావు, టీటీప్రసాద్, మండల జేసీఎస్ కన్వీనర్ తాటికొండ విష్ణు చేతుల మీదుగా పత్రాలు అందించారు. బొమ్మూరు సచివాలయం–4 జగనన్న సురక్ష కార్యక్రమం ఏఎంజీ ఆడిటోరియంలో ఎంపీడీవో డి.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్
- 48వ డివిజన్‌లో గడప గడపకూ..



ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్

రాజమహేంద్రవరం సిటీ: ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని వైఎస్సార్ సీపీ సిటీ కో ఆర్డినేటర్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 48వ డివిజన్ ఇన్‌చార్జి అర్జరపు వాసు ఆధ్వర్యంలో గురువారం లాలాచెరువు క్వారీ మార్కెట్ రోడ్డు, సీటీఆర్ఐ ఆటోస్టాండ్ నుంచి గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారన్నారు. ఆయనను మళ్లీ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ప్రజల కోసం నిరంతరం పాటుపడే నాయకుడు జగనన్న అని, ఆయనకు మీ అందరి ఆశీస్సులు, మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, నగర మహిళా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, పార్టీ నాయకులు కొత్త విజయ రాజ్యలక్ష్మి, ఎలక్ట్రికల్ ఏఈ డి.రవి కుమార్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

21, 22వ తేదీల్లో ఏపీఎన్జీవో సమావేశాలు

ధవళేశ్వరం: ఏపీ ఎన్జీవో 21వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలను విజయవంతం చేయాలని ఏపీఎన్జీవో అసోసియేషన్ ధవళేశ్వరం యూనిట్ అధ్యక్షుడు బొబ్బిలి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ధవళేశ్వరం ఏపీఎన్జీవో హోమ్‌లో గురువారం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. విజయవాడలో ఆగస్టు 21, 22 తేదీల్లో జరిగే రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేస్తారన్నారు. ధవళేశ్వరం నుంచి సుమారు 100 మంది ఉద్యోగులు రాష్ట్ర కౌన్సిల్‌కు హాజరయ్యేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. సమావేశంలో ఏపీఎన్జీవో కార్యదర్శి ఎస్. జయకుమార్, జిల్లా ఉపాధ్యక్షులు పాలిక రాజబాబు, సహాధ్యక్షుడు బి.లక్ష్మణుడు, కోశాధికారి కేఎన్ గౌరీశంకర్, ఉపాధ్యక్షులు పీఎస్ శేషు కుమార్, సయ్యద్ బాజీ, సహాయ కార్యదర్శులు ఎస్.సతీష్ కుమార్, కేఎస్ శ్రీనివాసరాజు, ఆదిత్య సోమేశ్వర్, ఎస్.వాసుదేవి పాల్గొన్నారు.

ఆర్డీ పద్మాశశిధర్‌కు అభినందనలు



ఆర్డీ పద్మాశశిధర్‌ను సత్కరిస్తున్న ఏపీ ఎన్జీవో నాయకులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం): వైద్య, ఆరోగ్య శాఖ జోన్ 2 పరిధిలోని సిబ్బందికి పదోన్నతులు కల్పించిన నేపథ్యంలో ప్రాంతీయ వైద్య,ఆరోగ్య సంచాలకులు పద్మాశశిధర్‌ను గురువారం ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అభినందించింది. జోన్ 2 పరిధిలోని ఏఎన్ఎంలు, ఎంపీహెచ్ఏ, ఎంపీహెచ్ఎస్‌లకు పదోన్నతులు లభించాయని ఆ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసుపులేటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు గుద్దటి రామ్మోహనరావు అన్నారు. కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వరరావు, రాజమహేంద్రవరం యూనిట్ ఉపాధ్యక్షులు ఎన్వీఎస్ ప్రతాప్, మహ్మద్ దురానీ పాల్గొన్నారు.

2న జాబ్‌మేళా

కడియం: ఏపీ స్టేట్ గ్రీనింగ్, బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, వైఎస్సార్ సీపీ నాయకులు శాకా పట్టాభి, వికాస సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ మాధవీలత కోరారు. కడియం హైస్కూల్లో ఆగస్టు 2న జరిగే జాబ్‌మేళా పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో శాకా పట్టాభి, సురేష్, వాసు, మణికంఠ, జగదీష్, సత్యనారాయణ పాల్గొన్నారు.